




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 300 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శనివారం 5 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


- మేం మద్దతిచ్చినా.. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు: మల్లికార్జున ఖర్గే
- ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు





# హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం

## హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే మాట్లాడారు.

వివరాలు 2లో..

- ఆ లెక్కల్లో ఒక్కటి తగ్గినా కాళ్లు మొక్కి తప్పుకుంటాను: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- కేసీఆర్, మోదీలు చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్
- తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం
- ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి
- మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య

**మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి.. ఎక్కడైనా చర్చకు సిద్ధం**

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

- విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ
- తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా
- ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్

వివరాలు 2లో..



## ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దన్న బొత్స
- కేసులు, బెదిరింపులకు భయపడబోమని వ్యాఖ్య
- ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూడటం సరికాదన్న బొత్స

వివరాలు 2లో..



## పార్టీని వీడినా నష్టం లేదు: తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హెచ్చరిక



- తెలంగాణ బీజేపీలో అసమ్మతి నేతలపై రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర వ్యాఖ్యలు
- పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరిక
- పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా పెద్ద నష్టమేమీ ఉండదని స్పష్టం
- జనసంఘ్ వ్యవస్థాపకుడినే సస్పెండ్ చేశామని గుర్తు చేసిన వైనం

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి పదవిపై డీకే శివకుమార్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు

- నా ప్రార్థనలకు సమాధానం లభించి తీరుతుందన్న డీకే
- త్వరలో డీకే ముఖ్యమంత్రి అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో కలకలం
- ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న సిద్ధరామయ్య
- ప్రస్తుతానికి అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తానని శివకుమార్ స్పష్టీకరణ



వివరాలు 2లో..

రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్..

## గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం!

- తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు
- గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం
- గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ల ద్వారా పార్టీలకు షోకాజ్ నోటీసులు జారీ
- ఈ నెల 10 లోపు నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచన

వివరాలు 2లో..




## ఎప్పటికైనా సీఎం అవుతా... బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా

- కొత్త పార్టీ పెట్టేది లేదు, బీఆర్ఎస్ తనదేనని కవిత స్పష్టీకరణ
- కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను ఏరివేస్తేనే పార్టీకి మనుగడ అని వ్యాఖ్య
- కేటీఆర్‌తో రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందన్న కవిత



హైదరాబాద్ పెన్ పవర్:రాజకీయాల్లో తన అంతిమ లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని, పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## నామినేటెడ్ జాతర: సీఎంకు జాబితా ఇవ్వాలని ఇంచార్జి మంత్రులకు ఖర్గే ఆదేశం..



- మార్కెట్ కమిటీలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆలయ పాలకమండళ్ల పోస్టుల భర్తీ
- గ్రంథాలయ, వక్ఫ్, ఆత్మ కమిటీలు, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలు కూడా..
- వెంటనే సీఎంకు జాబితా ఇవ్వాలని ఇన్ చార్జి మంత్రులకు ఏఐసీసీ చీఫ్? ఖర్గే ఆదేశం
- స్థానిక ఎన్నికల్లోగా భర్తీకి సన్నాహాలు

హైదరాబాద్ పెన్ పవర్: జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ సందడి మొదలు కానుంది. ఖాళీగా ఉన్న రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులతో పాటు జిల్లా స్థాయి పదవులనూ భర్తీ చేయనున్నారు. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ చీఫ్? మల్లికార్జున ఖర్గే జిల్లా స్థాయి నామినేటెడ్

వివరాలు 2లో..

## ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష.. ప్రజా సమస్యలపై నేతలతో చర్చ

- వైద్య పరీక్షల కోసం యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్
- పరామర్శకు వచ్చిన నేతలతో ప్రజా సమస్యలపై చర్చ
- రాష్ట్రంలో రైతుల ఇబ్బందులు, సాగునీటిపై ప్రధానంగా ఆరా
- యూరియా కొరత, బనకచర్ల అంశంపై నేతల నుంచి ఫీడ్‌బ్యాక్
- సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతలు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వివరాలు 2లో..



## రహ్మత్ నగర్ అభివృద్ధి నా బాధ్యత.. డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెడతా



హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ రహ్మత్ నగర్ డివిజన్ నుంచి ఎల్బీ స్టేడియం లో జరుగుతున్న సామాజిక న్యాయ సమర భేరీకి వెళ్తున్న కార్యకర్తల బస్సులను జెండా ఊపి ప్రారంభించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. రహ్మత్ నగర్ అభివృద్ధి తన బాధ్యత అని.. ఇక్కడ డ్రైనేజి వ్యవస్థను గాడిలో పెడతానని అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను తీసుకొచ్చి రహ్మత్ నగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు మంత్రి వివేక్.కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెరవేరుస్తున్నామని అన్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ డైరీలో చోటు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ముందుగానే టిక్కెట్లు ఖరారు చేసే పనిలో ఉన్నారని తెలిసింది. ముందుగా నియోజకవర్గాలకు టిక్కెట్లు ఖరారు చేస్తే వారు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని భావిస్తున్నారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జులుగా ఉన్న వారు ఇప్పటి నుంచే పనిచేసి జనంలోకి వెళ్లగలిగితే కొంత వరకూ అడ్వాంటేజీ ఉంటుందని భావిస్తున్నారు. అందుకే 175 నియోజకవర్గాల్లో దాదాపు వంద నియోజకవర్గాలకు అభ్యర్థులను నాలుగేళ్ల ముందు ఖరారు చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రత్యర్థి ఎవరన్నది సంబంధం లేకుండా వారు పార్టీ కోసం పనిచేసుకు వెళ్లాలంటే వారికి నాలుగేళ్ల కాలం పడుతుందని భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

**ముందే ఎన్నికలు వస్తాయని...**

ముఖ్యంగా జమిలి ఎన్నికలు సాధారణ ఎన్నికలకు ఏడాది ముందే వస్తాయని భావిస్తున్నారు. అంటే 2027 ఎండింగ్ లో కాని, 2028లో కానీ ఎన్నికలు జరిగే అవకాశముందని భావించి జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీలో గతంలో వారసులకు టిక్కెట్లు ఇచ్చి తప్పిదం చేశామని, ఈసారి అలా కాకుండా సీనియర్ నేతలకు మాత్రమే తిరిగి పోటీ చేయించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. వారసులను వచ్చే ఎన్నికల్లో పక్కన పెట్టాలని జగన్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు కొందరికి ఇప్పటికే జగన్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో మీరు పనిచేసుకుంటూ వెళ్లమని చెప్పినట్లు తెలిసింది. ఉదాహరణకు అంబటి రాంబాబుకు గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పదవి ఇవ్వడం కూడా అందులో భాగమేనంటున్నారు.

**పాత నియోజకవర్గాలకే...**

సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి మరెవరినైనా పోటీ చేయించాలని భావిస్తున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చిన వారికి కూడా సొంత నియోజకవర్గాలను కేటాయించాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే వాటిని మాత్రం కేటాయించరట. ఉదాహరణకు గత ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి ఆదిమూలం సురేష్ ను కొండపికి పంపారు. అయితే అక్కడ వైసీపీ గెలవడంతో సురేష్ ను తిరిగి సంతనూతలపాడు నియోజకవర్గానికి పంపాలని నిర్ణయించారు. మిగిలిన వారంతా వారి సొంత నియోజకవర్గాలకు వెళ్లిపోయేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం బట్టి తెలుస్తోంది.

**వివిధ కేసుల్లో ఉన్న వారు...**

మరొక వైపు వివిధ కేసుల్లో అక్రమంగా అరెస్టయిన వారికి టిక్కెట్లను ఇప్పటికే ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. గన్నవరం నుంచి వల్లభనేని వంశీ, మచిలీపట్నం నుంచి పేర్నినాని, గుడివాడ నుంచి కొడాలి నాని, దెందులూరు నుంచి అబ్బయ్య చౌదరి, తాడికొండ నుంచి నందిగం సురేష్, సర్వేపల్లి నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాచర్ల నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, చిలకలూరిపేట నుంచి విడదల రజని, తాడిపత్రి నుంచి పెద్దారెడ్డి, రాప్తాడు నుంచి తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం నుంచి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వంటి వారి పేర్లకు ఇప్పటికే ఓకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అక్రమ కేసుల్లో అరెస్టయిన వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కూడా జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద నాలుగేళ్ల ముందే జగన్ టిక్కెట్లపై ఫోకస్ పెట్టడంతో ఇక ఫ్యాన్ పార్టీలో కొంత సందడి మొదలయిందంటున్నారు.

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది. ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, తమను బెదిరింపులతో, కేసులతో భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళతామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయకపోవడం ప్రజలను వంచించడమేనని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని బొత్స హితవు పలికారు. ఇటువంటి వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గొంతును నొక్కాలని చూడటం సరికాదని తెలిపారు.

# హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం**

"గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.

**ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?**

దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా?

**మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా?**

ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపుర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్‌గాంధీ, నేను మణిపుర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా? సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్‌షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు" అని ఖర్గే విమర్శించారు.

# మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి.. ఎక్కడైనా చర్చకు సిద్ధం

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు.

తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు.రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని

కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పదవిపై డీకే శివకుమార్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న చర్చకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన తాజా వ్యాఖ్యలతో మరోసారి ఆజ్యం పోశారు. ముఖ్యమంత్రి కావాలన్న తన బలమైన కోరిక ఏదో ఒక రోజు నెరవేరుతుందన్న నమ్మకాన్ని ఆయన పరోక్షంగా వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ ఆశయాలపై మీడియా ప్రశ్నించగా తెలివిగా స్పందించారు."ప్రయత్నాలు ఫలించకపోయినా నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరకకుండా పోదు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం రాజకీయాలు చర్చించే సమయం కాదని, రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తమకు నాయకుడని, అధిష్ఠానం సూచనల మేరకే పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ మరో రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు

చేపడతారని చెప్పడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఊహాగానాలకు తెరదిస్తూ ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో కూడా ముఖ్యమంత్రికి మద్దతుగా నిలవడం తప్ప తనకు మరో మార్గం లేదని, అధిష్ఠానం ఏది చెబితే అది చేస్తానని డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# నామినేటెడ్ జాతర: సీఎంకు జాబితా ఇవ్వాలని ఇంచార్జి మంత్రులకు ఖర్గే ఆదేశం..

- మొదటి పేజీ తరువాయి

పోస్టులను వెంటనే భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. సీఎం మాట్లాడుతూ.. కొద్ది నెలల పీసీసీ చీఫ్, మంత్రులకు ఈ టాస్క్ అప్పగించానని, జిల్లాల నేతల పేర్లు ఇవ్వడం లేదని అన్నారు. దీనిపై ఏఐసీసీ చీఫ్ ఖర్గే స్పందిస్తూ ఇన్ చార్జి మంత్రులు జాబితాను సిద్ధం చేసి సీఎంకు ఇవ్వాలని సూచించారు.

స్థానిక ఎన్నికల కన్నా ముందుగా మార్కెట్ కమిటీల పాలక మండళ్లు, ఆలయ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థల పాలక మండళ్లు, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలు, ఆత్మ కమిటీల నియామకం జరగనుంది. ఖాళీ ఉన్న స్థానాల్లో కొత్త వారిని నియమించనున్నారు. ఈ క్రమంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్య ఇవ్వనున్నారు. వీటి భర్తీ ప్రక్రియ ఇన్ చార్జి మంత్రులకు అప్పగించారు. ఉమ్మడి జిల్లాలకు బాధ్యులుగా ఉన్న ఇన్ చార్జి మంత్రులు జాబితాను సిద్ధం చేసి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో ద్వితీయ శ్రేణి నాయకులు స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్ చార్జి మంత్రుల వద్దకు క్యూ కడుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి పదవుల కేటాయింపు ఆసక్తికరంగా మారింది.

నామినేటెడ్ పదవులు పొందిన వాళ్లు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సత్తా ఉన్న వారికే పదవులు దక్కే అవకాశం ఉందనే టాక్ ఉంది. ఎంపిక కూడా చాలా జాగ్రత్తగా సామాజిక సమీకరణాలు అంచనా వేస్తూ జరిగే అవకాశం ఉంది.

**కేసులు ఎత్తేయండి**

గత ప్రభుత్వ హయాంలో పార్ట నేతలపై కక్ష పూరితంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తేయాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అవసరమైతే ప్రత్యేకంగా కేబినెట్ సమవేశం ఏర్పాటు చేసి కేసులు ఎత్తివేయాలన్నారు.

# రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్.. గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం!

తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది.

ఈ విషయంపై దినపత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇవ్వాలని కూడా జిల్లా అధికారులను ఆదేశించింది. ఆయా పార్టీల నుంచి వివరణ స్వీకరించిన తర్వాత, వాటి గుర్తింపును రద్దు చేయాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన నివేదికను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని స్పష్టం చేసింది. జిల్లాల నుంచి అందిన నివేదికల ఆధారంగా తుది నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు**

1. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (హన్మకొండ)
2. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
3. జాగో పార్టీ (హైదరాబాద్)
4. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
5. తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
6. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
7. యువ పార్టీ (హైదరాబాద్)
8. బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
9. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ (రంగారెడ్డి)
11. జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
12. యువ తెలంగాణ పార్టీ (రంగారెడ్డి)
13. తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

# రహ్మత్ నగర్ అభివృద్ధి నా బాధ్యత.. డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెడతా

- మొదటి పేజీ తరువాయి

ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని.. ప్రభుత్వం తో మాట్లాడి తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు మంత్రి వివేక్.ఇదిలా ఉండగా శుక్రవారం ( జులై 4 ) ఎల్బీ స్టేడియంలో సామజిక న్యాయ సమరభేరీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సభలో ,మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం కార్యకర్తల కష్టమేనని అన్నారు.సాధ్యం కాదు అనుకున్న దాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు సుసాధ్యం చేశారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు.కేసీఆర్, బీజేపీ కలిసి కాంగ్రెస్?ను అడ్డుకునేందుకు ప్రయత్నించాయి.. కానీ తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను ఓడించారని విమర్శించారు. హైదరాబాద్?లో ఉన్న పెద్ద పరిశ్రమలను మోడీ తీసుకురాలేదని.. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్?కు పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. 11 ఏళ్లలో మోడీ తెలంగాణకు ఏం ఇచ్చారని ప్రశ్నించారు.

## పార్టీని వీడినా నష్టం లేదు: తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హెచ్చరిక

తెలంగాణ బీజేపీలో అసమ్మతి స్వరాలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని, నిబంధనలు పాటించకుంటే ఎంతటి నాయకుడిపై అయినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా నష్టపోయేది ఏమీ లేదని ఆయన తేల్చిచెప్పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ, "బీజేపీలో సిద్ధాంతం, క్రమశిక్షణ ముఖ్యం. పార్టీ కంటే ఏ ఒక్క నాయకుడూ గొప్ప కాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని స్పష్టం చేశారు. పార్టీ నియమాలను ఉల్లంఘించినందుకు ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన బల్ రాజ్ మదోక్‌ను సైతం సస్పెండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పునరుద్ఘాటించారు. ఇటీవల గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో రామచంద్ర రావు వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**కాంగ్రెస్ పార్టీపై విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభపై కూడా ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సభ కేవలం సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడానికేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ ఒక అక్షయపాత్రగా మారిపోయిందని రామచందర్ రావు వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో గ్యారెంటీలు, హామీల పేరుతో ఆర్భాటం చేసిన కాంగ్రెస్, వాటిని అమలు చేయడంలో మాత్రం విఫలమైందని దుయ్యబట్టారు. బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి ఇప్పుడు భీమ్ పేరుతో నాటకాలాడుతోందని ఆయన మండిపడ్డారు. గతంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని రామచందర్ రావు అన్నారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' వంటి నినాదాలకు తూట్లు పొడిచి, న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

## ఎప్పటికైనా సీఎం అవుతా... బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా

- మొదటి పేజీ తరువాయి

ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టబోనని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీ అంతర్గత వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా ఆమె కనబరిచారు.పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కొందరు దెయ్యాలు చేరాయని, వారిని పార్టీ నుంచి ఏరివేస్తేనే బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే కారణమని కవిత ఆరోపించారు. కష్టకాలంలో, ముఖ్యంగా ఈడీ కేసు సమయంలో పార్టీ నుంచి తనకు తగినంత మద్దతు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు, సోదరుడు కేటీఆర్‌కు మధ్య వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని, కానీ రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందని కవిత అంగీకరించారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చన్న ఆరోపణలపై మాట్లాడుతూ, కేసీఆర్ అలాంటివి చేయించరని, కింది స్థాయి అధికారులే చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తప్పక అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన సామాజిక సంస్థ 'జాగృతి'ని మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తానని, దాని కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తానని ఆమె తెలిపారు.

## ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష.. ప్రజా సమస్యలపై నేతలతో చర్చ

- మొదటి పేజీ తరువాయి

ఆయనను పరామర్శించేందుకు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఆసుపత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించిన కేసీఆర్, రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు, వ్యవసాయ రంగంలోని సంక్షోభం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఆరా తీశారు.

ముఖ్యంగా, రైతులకు యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. నేతలు వెల్లడించిన క్షేత్రస్థాయి వివరాలను కేసీఆర్ ఓపికగా విన్నారు. ప్రస్తుత పరిణామాలపై వారి నుంచి అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

# అల్లూరి స్ఫూర్తి యువతకు మార్గదర్శకం..






## జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూలై 4 :** అల్లూరి సీతారామరాజు త్యాగం, పోరాట పటిమ నేటి యువతకు మార్గదర్శకమని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్ధంగా పోరాడిన గొప్ప సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన చూపిన వీరత్వం, త్యాగం అందరికీ ఆదర్శమని ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హిమలత, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హేతుపద్దీకరణ పదోన్నతులు బదిలీలు పాఠశాల వర్గీకరణ తప్పుల తడకలు..

- ఏపిటిఎఫ్ పార్వతీపురం మరియు విజయనగరం జిల్లాల గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు ఆరోపణ...



**కురుపాం, పెన్ పవర్, జూలై -04.** స్థానిక శివన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించిన జోగినాయుడు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలను 9 రకాలుగా వర్గీకరించడం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకము, అంతేకాకుండా కొత్తగా సృష్టించబడిన 4693 పీ.స్ హెడ్మాస్టర్ పోస్టులలో 30% డిఎస్సీకి 70% పదోన్నతుల ద్వారా నింపాలి. ఆ సర్వీసు నిబంధనను పాటించకపోవడం వలన 1998 డీఎస్సీ 2000 డీఎస్సీ ల ద్వారా నియమించబడినఎస్జీటీలకు పదోన్నత లేకపోవడం వలన వారికి తీవ్రంగా నష్టం జరిగింది. వారికి పదోన్నతులు ఇచ్చే మాటు%శీ%టే సెకండరీ గ్రేడ్ టీచర్లు ముఖ్యంగా మహిళలు గుమ్మ లక్ష్మిపురం, కురుపాం, సాలూరు మరియు కొమరాడ మండలాల్లోని కొండలు పట్టేవారు కాదు.

ఈ వేలాది పిఎస్ హెడ్మాస్టర్ పోస్టులను వివిధ సబ్జెక్టులకు చెందిన స్కూల్ అసిస్టెంట్ల ద్వారా నింపడం ఘోరమైన తప్పిదమని ఆయన ఆరోపించారు.

ఇది ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకము, అంతేకాకుండా బదిలీల్లో కూడా క్లస్టర్ వేకెన్సీ లను ముందుగానే ప్రకటించకపోవడం వలన చాలామంది సీనియర్లు నష్టపోయారు, బదిలీ సీనియారిటీ జాబితాలో ముందున్న వారికి మరియు బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ యంత్రాంగం దాటవేసింది, మొత్తము ఈ తప్పుదాలను అన్నిటిని సరి చేయకపోతే రాష్ట్ర విద్యాశాఖ యంత్రాంగం న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకుంటుందని ఆయన హెచ్చరించారు.

అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలను తొమ్మిది రకాలుగా ముక్కలు చేయటం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించేందుకు విముఖత చూపడం కూడా చాలా ప్రమాదానికి దారితీస్తుంది. వేలాది సంఖ్యలో ఉపాధ్యాయులు హేతుబద్ధీకరణకు గురవుతారు.

దీనివలన ఉపాధ్యాయ పోస్టులు వేలాదిగ గల్లంతవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా అల్లూరి జయంతి నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఈరోజు విఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ మరియు ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ శాసనాన్ని వ్యతిరేకించి ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను అందరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన పోరాటం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, దామనపల్లి సర్పంచ్, అల్లూరి జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ,వైస్ ఎంపీపీ లోత దేముడు, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్,పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వసుపరి తిమోతి, మైనారిటీ వింగ్ మజీద్,కో ఆప్సన్ సభ్యులు దావీదు, వైసీపీ సీనియర్ నాయకులు పిండి రామకృష్ణ, వంతల చంటిబాబు,పాతూని లక్ష్మణ్, బొబ్బిలి వెంకట్రావు, కాకరి కేశవ్, దేశగిరి శంకర్, కంకిపాటి శ్రీరాములు, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, అరికట అంజి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..



**గుమ్మలక్ష్మీపురం జులై 04 పెన్ పవర్.** మండలకేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు నిర్వహించిన ట్రైబల్ రైట్స్ ఫోరం(టిఆర్ఎఫ్) నాయకులు.

ఈ సందర్భంగా ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బాలోవరాజు మాట్లాడుతూ. అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వాళ్లతో పోరాటం చేసి ఆదివాసీలందరినీ ఐక్యమత్యంగా ఒకటిగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళతో పోరాటం చేసిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అని గుర్తు చేసుకొన్నారు. ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మన హక్కులు చట్టాల్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరికి కూడా తెలియజేయాలని అల్లూరి సీతారామరాజు లాంటి పోరాటమాస్ఫూర్తి ప్రతి ఒక్కరీలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ యువతీ యువకులందరూ కూడా చెడు వ్యసనాలకు బానిసవకుండా ప్రతి ఒక్కరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి స్థానికంగా ఉన్న ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాతవరం లో ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు....







- అల్లూరి దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలి.....
- వైసీపీ సీనియర్ నేత పైల పోతురాజు......

**నాతవరం పెన్ పవర్ (జూన్ 04):** భారతదేశంలో బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజుని వైసీపీ సీనియర్ నేత,రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ బ్రిటీసర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజుని, భారత స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు,అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజుని ఆయన కొనియాడారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అన్యాయం, దోపిడికి వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత స్వతంత్ర పోరాటంలో గర్వించదగ్గ అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటువంటి మహనీయుడైన అల్లూరి సీతారామరాజును మనందరం స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,జడ్పిటిసి కాపారపు అప్పలనరస,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయకుమార్,సర్పంచ్ గొల్లగాని రాణి,ఎంఈఓ కామరెడ్డి వరహాలు బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,వైస్ చైర్మన్ కరక నవత, వర్తక సంఘం అధ్యక్షులు తూతిక నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీను,టిడిపి యువ నాయకులు చింతకాయల శ్రీను,శెట్టి లచ్చబాబు,సీతారాం, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,స్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంగా కళాశాల ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. టి.ఎన్. రసూల్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ టి.ఎన్. రసూల్ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల అధ్యాయమని, ఆయన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, బెంగాల్ విప్లవకారుల నుండి అల్లూరి ప్రేరణ పొందారని, బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని అన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి. గౌరీ శంకర్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసేందుకు చేసిన కృషి మరువలేనిదని, గిరిజనుల అటవీ హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల సారధ్యంలో అల్లూరి జయంతి వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన త్యాగాలను గుర్తు చేస్తూ, నేతలు మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం గిరిజన ప్రాంతాల్లో చెరగని ముద్ర వేసిందని వారు వ్యాఖ్యానించారు. “అల్లూరి ఒక వ్యక్తి కాదు, అది ఒక సమూహశక్తి. ఆయన స్ఫూర్తితో నేడు కూడా మన్య ప్రాంతాల్లో ఎన్నో ఉద్యమాలు కొనసాగుతున్నాయి,” అని నాయకులు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా, గిరిజనుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడిగా గుర్తించారు. ఆయన పేరుమీద ఏర్పాటు చేయబడిన జిల్లా గిరిజన ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, టిడిపి నాయకుడు ముక్కలి మహేష్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, జనసేన వైస్ ప్రెసిడెంట్ బత్తుల సిద్ధార్థ్ మార్క్, రీమల పాల్, లకే రాము, ఎం. రామ్ కిరణ్ కుమార్, బి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్వీట్స్, పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది.

## 75 వ వార్డులో ఘనంగా సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్, జూలై 04:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం 75వ వార్డ్ లో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 75 వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు పార్టీ అందించే సంక్షేమ కార్యక్రమాలు చేరుతున్నాయా, ఏ విధమైన సందేహాలు ఉన్నా వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో స్పందన తెలుసుకోవడానికి, రానున్న కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, 11440 కోట్లు కేంద్రం నుండి ,రాష్ట్రం నుంచి 2400 కోట్లు, మైన్స్, నీటి సరఫరా అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలోనే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ని లాభాల్లోకి వచ్చేటట్లు కృషి చేస్తున్నారని, ఆర్ నెంబర్ కలిగిన నిర్వాసితులకు ఉపాధికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మిగిలి ఉన్న నిర్వాసిత సోదరులకు వంద శాతం ఉపాధి దొరికేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని తెలిపారని వార్డ్ అధ్యక్షుడు నమ్మి అప్పారావు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జి అండిబోయిన అప్పారావు, వార్డ్ నాయకులు నంబారు కనకరాజు, తోకాడ అప్పారావు, ఉరుకూటి అప్పారావు, సీరా వెంకట్రావు, ఉరుకూటి అప్పలరాజు, నంబారు సింహాద్రి , నక్క గంగరాజు, మొల్లి అప్పలనాయుడు, మొల్లి రమణ, కనితి సన్యాసమ్మ, పెద్దాడ సరోజిని, దొమ్మేటి సోమనాయుడు, కాకినాడ రాజు తదితరులు పాల్గొన్నారు.ం

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన - గాజువాక టిడిపి శ్రేణులు




**గాజువాక పెన్ పవర్, జూలై 04:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక టిడిపి కార్యాలయంలో గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాస్య సుంకాల నుంచి భారతదేశ పౌరులను విముక్తి కలిగించడానికి సాయుధ పోరాటమే శరణ్యమని నమ్మి గిరిజనులను చైతన్యపరచి వారిలో స్వాతంత్ర పోరాట కాంక్షను రగిలించి స్వతంత్ర ఉద్యమాన్ని నడిపిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ముఖ్యంగా నేటి యువత వారి ఆశయ సాధనలో కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ పరిశీలకులు ఎంవీఎస్ చౌదరి గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గుర్రం నూకరాజు , జాజుల గంగరాజు, దాట్ల శ్రీనివాసరాజు, తాతారావు తదితరులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు





**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూలై 4:** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా స్థానిక అల్లూరీ యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూర్య ప్రకాష్,నవసూర్య ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్న తుడుము సుబ్బారావు,స్వామిలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అతి చిన్న వయసులోనే రెండు సంవత్సరాములు తెల్లదొరాలను బ్రిటిష్ వాళ్లకు గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు గిరిజన మన్య ప్రాంతంలో విప్లవ సైన్యాన్ని ఏర్పాటుచేసిన పోరాటయోధుడు పోరాటాలకు నిరంతర స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. గిరిజన హక్కులు చట్టాలు రక్షించుకోవాలంటే అల్లూరి స్ఫూర్తితో పోరాటాలను గిరిజన యువత మహనీయుడి ఆశయాల సాధన కోసం మనమందరం కృషీ చేయాలని అన్నారు. అనంతరం స్థానిక పి హెచ్ సీ రోగులకు వైద్యాధికారి రాంబాబు చేతులు మీదుగా,పాలు,పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింహాద్రి, అల్లూరి యూత్ సభ్యులు బాలరాజు,సురేంద్ర ఉదయ్,కిరణ్, అరుణ్ రాజు, తదితరులు పాల్గొనారు.

## “కొయ్యూరు” లో ఘనంగా అల్లూరి 128 వ జయంతి వేడుకలు...



**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 4 :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మంప, రాజేంద్రపాలెం, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ సభలు విప్లవ గీతాలతో కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనలో గిరిజన హక్కుల కోసం పోరాడి గొప్ప యోధుడని అంతేకాకుండా గిరిజన హృదయాల్లో స్వాతంత్ర కాంక్షను నింపారని ఆయన త్యాగం యువతకు ఆదర్శం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్, సిపిఎం నేత సూరిబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, సాగిన సంజీవ్, బాచి, ఖాన్, మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు, కొయ్యూరు ఎంపీడీవో ప్రసాద్ రావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సీలేరు రిజర్వాయర్‌లో సీ-ప్లేన్ సేవలకు ప్రభుత్వం ఆమోదం

తహసీల్దార్ టి.రామకృష్ణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4:**సీలేరు రిజర్వాయర్‌లో సీ-ప్లేన్ సేవలను ప్రారంభించేందుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని గూడెం కొత్తవీధి తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో జెన్ కో అధికారులతో కలిసి సీలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రాజెక్ట్ ప్రదేశాన్ని సందర్శించి, సీ-ప్లేన్ సేవల అమలు విధానంపై చర్చించారు. ఇది ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతోందని, టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తుందని తహశీల్దార్ అన్నారు. అనంతరం తహశీల్దార్ టి. రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై, పాఠాలు బోధించి వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీను, వీఆర్ఓ స్వరూప్, గ్రామ సర్వేయర్లు సతీష్, రింకు ప్రశాంత్, జెన్ కో అధికారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ





**నర్సీపట్నం, పెన్ పవర్ ( జులై 04) :**బ్రిటిష్ సేనలను గడగడలాడించిన మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని నర్సీపట్నంలో 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్ లు ఆవిష్కరించారు. పెదబొడ్డేపల్లి వంతెన వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగింది. క్షత్రియ సేవా సంఘం తరుపున కృష్ణాపేలస్ అధినేత బంగార్రాజు మంత్రులకు ఘనస్వాగతం పలికారు. క్షత్రియ సంఘం సభ్యులు విగ్రహం ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో పార్కు సుందరీకరణకు 25 లక్షలు ఖర్చు చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి విగ్రహం ముందు వాటర్ ఫౌంటెన్ ను, విగ్రహం వెనుక భాగంలో 50 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామన్నారు. నేటి నుంచి ఈ ప్రాంతాన్ని అల్లూరి సీతారామరాజు సెంటర్ గా పిలుచుకోవాలని స్థానికులకు పిలుపునిచ్చారు. పోస్టల్ అడ్రస్ లో కూడా అలాగే రాయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవా సంఘం ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, కృష్ణా ప్యాలెస్ అధినేత బంగార్రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సాగి చంటిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరునికి ఘన నివాళి

కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4:**మన్యం వీరుడు స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 13 వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న మన్యం వీరుని విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ గ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారిక జక్కన్న,కొండపల్లి పైడ్రాజు, నేతల త్రినాధ్ గుంజ శీను, ఎస్.కె నూరి,లక్ష్మణరావు, ప్రకాష్,శ్రీను.రమణమూర్తి,శీనుసూర్యనారాయణ

## జీ.కె. వీధి పంచాయతీలో శానిటేషన్, హొటళ్ల పరిశీలన



**గూడెం కొత్తవీటి,పెన్ పవర్,జూలై 4:**గూడెం కొత్తవీటి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ ఆధ్వర్యంలో జీకే వీధి పంచాయతీలో శుక్రవారం శానిటేషన్ జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలో పరిశుభ్రతా నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికార బృందం ఐవిఆర్ఎస్ సర్వేకు సంబంధించిన అవగాహనను ప్రజలకు కల్పించింది. ప్రజల అభిప్రాయాలు సక్రమంగా నమోదు అయ్యేలా ఐవిఆర్ఎస్ సర్వేలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదే విధంగా జి.కె. వీధిలో గల టిఫిన్, భోజన హొటళ్లను పరిశీలించారు. వంటశాలలు, వాడే పాత్రలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని హొటల్ యజమానులకు సూచనలు చేశారు. హొటళ్లలో తినే వ్యక్తులకు త్రాగటానికి వేడి నీరు ఇవ్వాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశు భ్రంగా ఉంచాలని గ్రామ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.



## 71,72 వార్డుల్లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**గాజువాక:పెన్ పవర్, జూలై 04:** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు గాజువాక శ్రీనగర్ జంక్షన్లో ఆర్టీసీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైయస్సార్ సిపి పార్టీ 72 వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్, 71 వార్డు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్ రాజు, గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కృష్ణంరాజు పాల్గొని మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వైయస్సార్ సిపి పార్టీ 72 వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూమన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడని, ఆయన ఆంధ్రుడు అయినందుకు మనమందరం ఎంతో గర్వపడాలని,ఆ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు బ్రిటిష్ వారి దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యారన్నారు.గిరిజనుల శ్రమ, ఆస్తి దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా ఉండేదని తెలిపారు. ఈ కారణంగా మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేదని చెప్పారు.మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి, బ్రిటిష్ వారి దోపిడీని ఎదుర్కోవడానికి సీతారామరాజు గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేశారన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులను సమీకరించి వారి దురలవాట్లను దూరం చేసి, యుద్ధ విద్యలు, గెరిల్లా యుద్ధ పద్ధతులు నేర్పి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడినట్లు వివరించారు.అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకొని ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

71 వార్డు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తన స్వాతంత్ర పోరాటాలతో మన్యానికి వన్నె తెచ్చారన్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొని నిలబడే అలాంటి మహనీయుని స్మరించుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. సమాజంలోని పెద్దలను గౌరవించడం, ఆ సమాజానికే గౌరవాన్ని తెస్తుందన్నారు. అల్లూరి సీతారామరాజు సామాజిక, పరిపాలన వ్యవస్థలపై పోరాడినట్లు, పేదరికం, నిరక్షరాస్యత, దురాలవాట్లను పోగొట్టడానికి ఆయన యుద్ధం చేశారన్నారు. ఆయన మార్గంలో మనమందరం నడిస్తే, సమాజానికి మంచి జరుగుతుందని వివరించారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**గుమ్మలక్ష్మీపురం జులై 04.పెన్ పవర్.**ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులు మీద చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, చైర్మన్లు,కలెక్టర్లు,అంబేద్కర్. శ్యాం ప్రసాద్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం






**చింతపల్లి, పెన్ పవర్,జులై 4:**స్వర్గీయ వంగవీటి మోహనరంగా యొక్క 78వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఫస్ట్ బ్లడ్ బ్యాంక్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గాజుల శ్రీను, జనసేన పార్టీ నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, పెద్దలు పసుపులేటి వినాయకరావు,మోసాద రాము, పైలా శ్రీనివాసరావు, తరుణ్, ఇంటి చిన్న,గడ్డం నాని, బండారు నాయుడు, బోనంగి చిన్నయ్య( సిపిఎం జిల్లా నాయకులు) పాంగి ధనుంజయ్( సిపిఎం మండల కార్యదర్శి) తాడి రమణ, సాగిన చిరంజీవి, జోగి తదితరులు ఈ రక్తదాన శిబిరానికి మద్దతుగా పాల్గొన్నారు.సమాజ సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. వంగవీటి మోహనరంగా యొక్క సేవా గాథలకు ఇది ఒక నివాళిగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# మన్యం వీరుడు నేటి యువత కు ఆదర్శం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4 :**మన్యం వీరుడు, విప్లవ కారుడు అల్లూరి సీతారామరాజు నేటి యువత కు ఆదర్శమని విఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం. వి. ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్బంగా విఎమ్ఆర్డిఏ కార్యాల యం లో చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ కమిషనర్ కేస్. విశ్వనాథన్., జాయింట్ కమిషనర్ కె రమేష్ , కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ %×ూూ% మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన్యం లో గిరిజ నులను రెవెన్యూ యాక్ట్, రెంట్ యాక్ట్ ల ద్వారా వారియొక్క ఆస్తులను కొల్లగొడుతుంటే వారికి అండగా బ్రిటిష్ వారికి ఎదురొడ్డి నిలచి తొట్టతొలుత స్వాత్రంతోద్యమనికి తెరతీసిన మహనీయుడని కొనియాడారు.తదుపరి చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు కు భారత స్వాతంత్ర్య ఉద్య మంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నా రు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గిరి జనులను సమీకరించి, సాయుధ పోరాటం చేశారన్నారు. నిరక్షరాస్యులైన గిరిజనులను ఐక్యం చేసి, పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రా జ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతా రామరాజు అని కొనియాడారు.ఆయన త్యాగం, ధైర్యం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. ఆయన జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విఎమ్ఆర్డిఏ ప్రధాన ఇంజనీ ర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ బలరామరాజు,ఉన్నతాధికారులు, ఉద్యో గులు, సిబ్బంది పాల్గొన్నారు

# జనార్యంలోకి కొండచిలువ పట్టుకొని తీసుకువెళ్లిన అటవీశాఖ సిబ్బంది



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 4:**13 వ వార్డు ఆరిలోవ కాలనీ ఆఖరి బస్ స్టాప్ సమీపంలో శుక్రవారం సమీప కొండలపై నుండి భారీ కొండచిలువ రోడ్లపైకి రావడం గమనించిన గమనించిన ప్రజలు భయభ్రాంతులైనారు. అది గమనించిన టిడిపి నాయకులు కెల్లా సత్యనారాయణ ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేయడంతో సిబ్బంది వచ్చి భారీ కొండచిలువను బంధించి తీసుకుని వెళ్లారు. పట్టుకున్న కొండచిలువను కంబాలకొండ అడవి ప్రాంతంలో వదిలిపెడతామని వారు తెలియజేశారు

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

- ముఖ్య అతిధిలు గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం



**గాజువాక పెన్ పవర్, జూలై 04** మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధి లక్ష్మీపురం కాలనీలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. సుబ్బరాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ఏ. సూర్యనారాయణ, బిల్డర్ రాజు, సుబ్బరాజు, కొవ్వూరు రామరాజు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం





**గాజువాక పెన్ పవర్, జూలై 04**

ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల కోసం గడపగడపకు వెళ్లి సంక్షేమం కరపత్రాలు పంచి ప్రజలకు తెలియజేసిన: 65వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు వార్డ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు

విశాఖ జిల్లా గాజువాక 65 వార్డ్ వాంబే కాలనీలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస రావు ఆదేశాలు అనుకూలంగా గాజువాక సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ రావు సూచనలతో 65 వార్డు టిడిపి వార్డు అధ్యక్షుడు రట్టివాసు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వార్డులో పార్టీ కార్యకర్తలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 65 వ వార్డ్ టిడిపి వార్డు అధ్యక్షుడు రట్టివాసు పార్టి కార్యకర్తలతో కలిసి కాలనీ లో ఉన్న ప్రతి గడపగడపకు వెళ్లి వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకొని, ఇప్పటివరకు పార్టీ తీసుకువచ్చే పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రట్టి వాసు, పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎలక్షన్స్ ముందు ప్రజలకు ఇచ్చే హామీలను పూర్తి అయిన సందర్భంగా సూపరి పాలన తొలి అడుగు సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన పథకాల కోసం వివరించామని అన్నారు అలాగే ప్రతి ఒక్కరి దగ్గర మంచి విశేష స్పందన వస్తుందని ఇది మంచి ప్రభుత్వం అని అంటున్నారు అని అని తెలిపారు..

ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ అంగ కృష్ణ. వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు. వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ దాట్ల శ్రీనివాసరావు.వార్డ్ ఉపాధ్యక్షుడు పాటిబల్ల శివ శాస్త్రి. వార్డ్ అడ్వైజర్ సింగంపల్లి దేముడు.వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొయ్య గురుమూర్తి. సెక్రటరీ కనకల త్రినాథ్. తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు సమ్మిడి ఉమ్మ. వార్డ్ మహిళ ఆర్గనైజర్ కొట్టిన శ్రీలక్ష్మి

యూనిట్ ఇంచార్జ్ రేఖ రోషన్. గొల్లపల్లి సత్యనారాయణ.భూత్ ఇన్చార్జులు కే ఎస్ ఎస్ సాధికారలు కార్యకర్తలు మహిళలు , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అల్లూరి సీతారామ రాజు 128 వ జయంతి వేడుకల్లో కె కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 04 :**అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వైసార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు మరి యు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త మొల్లి అప్పారావు , పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ కమిటి అధ్యక్షులు జోన్స్ వెస్లీ , పేర్ల విజయ చంద్ర, జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడార్ బాణాల శ్రీనివాస్ , పార్టీ ముఖ్యనాయుకులు నండిపల్లి కృష్ణ రాజు ద్రోణంరాజు శ్రీ వత్సవ, సతీష్ వర్మ, ఫరూక్ , అల్లం పల్లి రాజ బాబు , కార్పొరేట్లు అనిల్ రాజు , బిపిఎన్ కుమార్ జైన్ , మువ్వల లక్ష్మి సురేష్ , ఎం.డి.షరీఫ్ , అనుబంధం విభాగం అధ్యక్షులు అంబటి శైలేష్, పెడాడ రమణి కుమారి , బొని శివ రామ కృష్ణ , పులగం కొండ రెడ్డి , బొండా ఉమా మహేశ్, పిలా ప్రేమ జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ , మల్లేశ్వరి పార్టీ నాయుకులు శ్రీదేవి వర్మ , సత్యాల సాగరిక , రామ కృష్ణ రెడ్డి , కనక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయాలి



పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 4:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, “బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ” పేరుతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి ఇచ్చిన తప్పుడు హామీలు, మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో భారీ సమావేశం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురుసాల కన్నబాబు, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్, మాజీ శాసన సభ్యుడు, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం కోసం ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేరలేదు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చేసిన మోసాలను గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం చేరింది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం ప్రజలను మోసం చేస్తోంది,” అని విమర్శించారు.అలానే, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండల, పంచాయతీ నాయకుడు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు చంద్రబాబు మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, ఎమ్మెల్సీలు డాక్టర్ కుంభ రవిబాబు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ మంత్రులు పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,మాజీ ఎంపి గొడ్డేటి మాధవి, మాజీ జీసీసీ చైర్పర్సన్ శోభ స్వాతి రాణి, ఇతర జిల్లా నేతలు, ఎంపీపీలు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలను సందర్శించిన సర్పంచ్.

**వై.ఎస్.ఆర్.సి.పి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బొత్తాడా గౌరీ శంకర్.**





**గుమ్మలక్ష్మీపురం జులై 04. పెన్ పవర్.** మండలంలో గల భద్రగిరి జి.టి.డబ్ల్యూ.హెచ్ బాలికల పాఠశాలను సందర్శించిన బొత్తాడా గౌరీ శంకర్.ఈ సందర్భంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,విద్యార్థులతో కలిసి ఆయన జయంతిని స్మరించుకోవడం జరిగింది.అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి పరిశుభ్రంగా ఉందని ప్రతిరోజు ఇలాగే ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.భోజనశాల,స్టాక్ రూమ్ పరిశీలించారు.విద్యార్థిలతో కలిసి భోజనం చేశారు.రుచిగా ఉందని ఆయన అన్నారు.గౌరీ శంకర్ మాట్లాడుతూ.ప్రస్తుతం ఈ పాఠశాలలో 397 మంది బాలికలు చదువుతున్నారని ముఖ్యంగా మరుగుదొడ్లు,స్నానపు గదులు చాల తక్కువగా ఉన్నాయని దానివల్లన విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.పక్కనే నిర్మాణంలో ఉన్న “నాడు-నేడు” భవనం త్వరితగతిన పూర్తయితే, విద్యార్థులకున్న తాత్కాలిక ఇబ్బందులు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు.ఏఎన్ఎం లకొరత కూడా ఉందని.చాలామంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారని రాత్రి సమయంలో ఇబ్బందులు కలిగితే పట్టించుకునే వారు లేరని ఆయన అన్నారు.ఈ విషయాలపై సంబంధిత అధికారులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా నా వంతు కృషి చేస్తానని బొత్తాడు గౌరీ శంకర్ అన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

- మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, సేవల విస్తృతిపై ప్రధానంగా దృష్టి
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలి
- డీఆర్సీ, దిశా అజెండా అంశాలపై సమీక్షించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 04 :** నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇటీవల జరిగిన డీఆర్సీ, దిశా సమావేశాల్లో చర్చించిన అంశాల పై కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం వివిధ విభాగాల అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తా వించిన అంశాలపై ఆయా శాఖల ఆధ్వర్యంలో సమీక్షించుకోవాలని, సమస్యలకు త్వరితగిన పరిష్కారాలు చూపాలని సూచించారు. ప్రాథ మిక, ద్వితీయ, సేవా రంగాల్లో ఎంపీ, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించి అంశాలపై చర్య లు తీసుకోవాలని చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అధికంగా శ్రమించాలన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, సేవల విస్తృతిపై ప్రధానంగా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నా రు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టా లని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమా వేశంలో భాగంగా ఆయా శాఖల పరిధిలో ఇప్ప టి వరకు చేపట్టిన చర్యల గురించి, సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీఆర్సీ, దిశా సమావేశాలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టులను వారం రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, ఆర్డీవో లు, ఎస్.డి.సి.లు, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంకు

- అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు విద్యార్థినీ జి మాధురి.



**ముంచం గిపుట్టు, పెన్ పవర్, జూలై 04.** ఇటీవల విడుదలైన పీజీ హిందీ ప్రవేశ పరీక్షల ఫలితాలలో అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రానికి చెందిన గంపరాయి మాధురి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది. మాధురి హిందీ పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏపీలో మొదటి ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె మాధురి ఎంతవరకైనా చదివించడానికి సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతో మండల, జిల్లా వాసులు పలువురు మాధురిని అభినందించారు.

# ఆసేతు హిమాచలం.. వరదలతో అల్లకల్లోలం.. 60 మంది బలి



**హైదరాబాద్ పెన్ పవర్:** హిమాలయ రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ వరదలతో అల్లాడుతోంది.. ఇప్పటికే తీవ్రంగా అల్లకల్లోలం అయిన ఈ రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాల ముప్పు ఉందనే కథనాలు బెంబేలెత్తిస్తున్నాయి. భారీ వర్షాలు ఏ రాష్ట్రంలో అయినా కురుస్తాయి. అయితే, హిమాచల్ అలా పడితేనే ప్రమాదం. ఎందుకంటే హిమాలయాలకు తోడు భారీ కొండల నుంచి రాళ్లు పడడంతో ప్రాణ నష్టం సంభవిస్తూ ఉంటుంది. వాస్తవానికి దాదాపు జూన్ వరకు హిమాచల్ ప్రదేశ్ టూరిస్ట్ స్పాట్. ఆపై వర్షాలు మొదలవుతాయి. ఇప్పుడు ఇదే పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలతో ఆకస్మిక వరదల కారణంగా హిమాచల్ కొన్ని రోజుల్లోనే 63 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారని చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే రాష్ట్రానికి రూ.400 కోట్ల నష్టం వాటిల్లింది. ఇంకా ఎక్కువే నష్టం ఉండొచ్చని.. తుది లెక్కల తర్వాతే కచ్చితంగా చెప్పగలం అని అంటున్నారు. ఇక జిల్లాల వారీగా చూస్తే మండిలో 17, కాంగ్రాలో 13, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు చనిపోయారు. అత్యంత ఎక్కువగా నష్టపోయింది మండినే. ఈ జిల్లాలోని తునాగ్, బాగ్సాయెద్ లు వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ జిల్లాలోనే 40 మంది గల్లంతు అయినట్లు కథనాలు వస్తున్నాయి. వందలమందికి గాయాలు కాగా.. అంతే సంఖ్యలో ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. ఇప్పటికే విద్యుత్తు సరఫరా నిలిచిపోయి వేలాదిమంది చీకట్లో మగ్గుతున్నారు. కొండలు అధికంగా ఉండే హిమాచల్ లో ప్రతిసారీ వర్షాల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంది. రాకపోకలు కూడా నిలిచిపోవడంతో ప్రజలకు సాయం అందించడం కూడా ఇబ్బందిగా మారుతుంది. హిమాచల్ లో బియాస్ ప్రధాన నది. దీంతోపాటు కుండపోత వర్షాలకు చాలా నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. వర్షాలకు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నందున 400 పైగా రోడ్లను మూసివేశారు. కాగా, పలు జిల్లాలకు భారత వాతరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# వచ్చే ఎన్నికల్లో జగన్ గెలుస్తాడా.. వైసీపీ లెక్కలెలా ఉన్నాయ్...?



**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. అయినా.. ఇప్పటి నుంచే జగన్ గెలుస్తాడని.. తమ ప్రభుత్వం వచ్చేస్తుందని పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు చర్చ చేస్తున్నారు. పార్టీ అధినేత జగన్ కూడా.. మనదే ప్రభుత్వం అన్నధీమాను వ్యక్తం చేస్తున్నారు. దీనికి 2 కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వైసీపీ పెద్ద ఎత్తున ఈ విధమైన ప్రచారాన్ని ముందుకు సాగిస్తోంది. అయితే.. ఈ వ్యవహా రంపై విశ్లేషకుల వాదన మరో విధంగా ఉంది.

**ఇంతకీ వైసీపీ చెబుతున్న కారణాలు చూస్తే..**

1) ప్రజల్లో వ్యతిరేకత: కూటమి సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయిందని వైసీపీ అంచనా వేస్తోంది. రైతులు, మధ్యతరగతి వర్గాలు.. మహిళలు ఆందోళనతో ఉన్నారని నాయకులు చెబుతున్నారు. అయితే.. దీనిపై విశ్లేషకుల వాదన వేరేగా ఉంది. వ్యతిరేకత ఇంకా పెరగలేదని.. ఎప్పటికప్పుడు అలాంటి సంకేతాలు వస్తున్న దరిమిలా.. సర్కారు వాటిని సర్దుబాటు చేసుకుంటోందని చెబుతున్నారు. కాబట్టి వైసీపీ ఆలోచన సరికాదన్నది వారి వాదన.

2) కూటమిలో కుమ్ములాట: ఈ విషయాన్ని కూడా వైసీపీ తరచుగా ప్రస్తావన చేస్తోంది. కూటమిలో నాయ కులు కలివిడిగా లేరని.. విడివిడిగానే ఉన్నారని చెబుతోంది. గత ఏడాది ఎన్నికలకు ముందున్న పరిస్థితి ఇప్పుడు లేదని అంటున్నారు. అందుకే.. వచ్చే ఎన్నికల నాటికి కూటమి ముక్కచెక్కలు అవుతుందని ఇది తమకు లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. దీనికి కొన్ని ఉదాహరణలు కూడా చెబుతున్నారు. అయితే.. దీనిని విశ్లేషకులు ఖండిస్తున్నారు.

కూటమి పార్టీల్లో రెండు కాదు.. మూడు ఉన్నాయన్న విషయాన్ని జగన్ మరిచిపోతున్నారని.. ప్రముఖ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ-జనసేన ఐక్యత ఎక్కడా తగ్గలేదని చెబుతున్నారు. టీడీపీతో మాత్రమే కొంత విభేదాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ వైసీపీ ఊహించినట్టుగా.. కూటమి విడిపోయినా.. టీడీపీ మాత్రమే సెపరేట్ అయి.. బీజేపీ-జనసేన ఐక్యంగా ముందుకు వెళ్తాయని అంటున్నారు. ఇది వైసీపీ ఓటు బ్యాంకును చీల్చుతుందని.. మళ్లీ 2024 %-%లాంటి%-% ఫలితాన్నే ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కాబట్టి వైసీపీ చెబుతున్నది సరికాదని అంటున్నారు.

# సీఎం అభ్యర్థిగా స్టార్ హీరో.. తమిళనాట స్టాలిన్ తో ఇక వారే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికలు ఇంకా దాదాపు ఏడాది ఉండగానే తమిళనాట రాజకీయాలు వేడెక్కుతున్నాయి.. ఓవైపు సీఎం స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని డిప్యూటీ సీఎం చేసి వారసుడికి రంగం సిద్ధం చేశారు.. విశ్వ నటుడు కమల్ హాసన్ ను ఎంపీని చేసి ఆయన ఫ్యాన్స్ ను ఖుషీ చేశారు.. మరోవైపు తమిళ మహిళను జాతీయ అధ్యక్షురాలిగా చేసి తమిళ గడ్డపై సత్తాచాటాలని బీజేపీ ఎత్తుకు పైఎత్తు వేస్తున్నాయి. ఈ క్రమంలో అత్యంత ఆదరణ ఉన్న స్టార్ హీరో విజయ్ 2024లో రాజకీయ అరంగేట్రాన్ని ప్రకటించారు. తమిళ వెట్రిగ కళగం (టీవీకే) పేరిట పార్టీని స్థాపించారు.

ఇప్పుడు విజయ్ పార్టీ తమిళనాట ఒంటరిగా వెళ్తుందా? లేక ఏదో ఒక కూటమిలో చేరుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. మొన్నటి ఓ సర్వేలో సీఎం అభ్యర్థిగా చాలామంది తమిళులు మరోసారి స్టాలిన్ కే ఓటు వేశారు. తదుపరి స్థానంలో కూడా విజయ్ లేరు. అయితే, ఇంకా ఏడాది ఉండగానే ఏమీ చెప్పలేం. టీవీకే ఇప్పటికే తొలి మహానాడును జరుపుకొంది. పార్టీ స్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు లక్షలాదిగా జనం తరలివచ్చారు. విజయ్ కూడా సీరియస్ రాజకీయ నాయకుడిగానే కనిపించారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయాలు కూడా బడుగు, బలమీన వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉన్నాయి. పాలనను పంచుకోవడం.. అధికారాన్ని పంచుకోవడం.. ఇదీ విజయ్ పార్టీ నినాదం. అయితే, రాజకీయాల్లోకి వచ్చేస్తున్నా అని వెనక్కు తగ్గిన రజనీకాంత్, వచ్చి విఫలమైన కమల్ హాసన్ వంటి దిగ్గజ నటుల తరహాలో కాకుండా విజయ్ తన పేరులో పార్టీ పేరులో ఉన్న విజయాన్ని సాధిస్తారా? లేదా? అన్నది వచ్చే ఏడాది తేలనుంది. కాగా, తాజాగా తమ అధినేత విజయ్ ను సీఎం అభ్యర్థిగా ప్రకటించింది విజయ్ పార్టీ. చాలా ప్రాంతీయ పార్టీల్లో ఉన్నట్లే టీవీకేలోనూ వ్యవస్థాపకుడే సీఎం అభ్యర్థి అయ్యారు. ఆయనను సీఎం అభ్యర్థిగా ఎన్నుకుంటూ టీవీకే కార్య నిర్వాహక మండలి తీర్మానం చేసింది. ఇప్పటికైతే ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తామని విజయ్ పార్టీ చెబుతోంది.

# 90 సీట్లు-పదేళ్ల అధికారం.. కాంగ్రెస్ టార్గెట్ బాగుందే!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భారీ లక్ష్యాన్నే నిర్దేశించుకుంది. వచ్చే ఎన్నికల్లో విజయం దక్కించుకోవడమే కాదు.. మరో పదేళ్ల వరకు అధికారం తమదేనని ధీమా వ్యక్తం చేసింది. ఇదేదో చిన్న చిన్న నాయకులు చెప్పిన మాట కాదు. ఏకంగా.. సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు చెప్పిన మాట. తాజాగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సంస్థాగత సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పార్టీకి శ్రీరామరక్షగా పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికల్లో 90 సీట్లు పక్కాగా కాంగ్రెస్ ఖాతాలో పడతాయని చెప్పారు. అసలు ప్రభుత్వ వ్యతిరేకత అనే మాటే లేదని.. దీనిని పుట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే ప్రజలు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి కూడా దాదాపు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరో పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదన్నారు. ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా పాలన అందిస్తున్నట్టు చెప్పారు. అయితే.. ఈ బాధ్యతను క్షేత్రస్థాయిలో నాయకులు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. క్షేత్రస్థాయిలో నాయకులకు పదవులు ఇస్తున్నామని.. వాటిని లైట్‌గా తీసుకోవద్దని తెలిపారు. కష్టపడి పనిచేయడం ద్వారానే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కష్టపడి పనిచేసేవారికి పదవులు కూడా దక్కుతాయన్నారు. ఇప్పుడు కష్టపడి పనిచేస్తేనే.. భవిష్యత్తులో పదవులు ఇస్తామని తేల్చి చెప్పారు. తాను పార్టీ చీఫ్‌గా ఉన్నప్పుడు 50 వేల సభ్యత్వాలు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**సాధ్యమేనా?**

ఖకాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆశలు ఉండొచ్చు.. మరి ఇవి సాధ్యమేనా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. మారు తున్న కాలానికి అనుగుణంగా రాజకీయాలు కూడా మారుతున్నాయి. మాకేం ఇస్తున్నారని మాత్రమే కాదు.. మాకేం తెస్తున్నారని కూడా ప్రజలు చూస్తున్నారు. ఇదేసమయంలో ఉద్యోగ, ఉపాధి తదితర అంశాలు కూడా కొలమానంగా మారాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పెట్టుకున్న లక్ష్యం నెరవేరుతుందా? అనేది ప్రశ్న. మరోవైపు బీజేపీ, బీఆర్ ఎస్‌ల నుంచి తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ గట్టి లక్ష్యం చర్చగా మారింది.

# విగ్రహాలకే 'రంగా' పరిమితం: వారసుడిపై ట్రోల్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** వంగవీటి మోహన రంగా. ఈ పేరుకు పెద్దగాపరిచయం అవసరం లేదు. కాపు నాయకుడిగానే కాకుండా.. పేదల నాయకుడిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారు. శుక్రవారం ఆయన జయంతి. ఈ కార్యక్రమాన్ని ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ జోరుగా నిర్వహిస్తున్నారు. విజయవాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. భోజనాలు కూడా పెట్టారు. అయితే.. ఈ వ్యవహారంపై కాపు నాయకుల్లో అసంతృప్తి ఏర్పడింది. విగ్రహాలకే రంగా పరిమితమా? అంటూ.. ట్రోల్స్ చేస్తున్నారు. దీనివెనుక ఎవరున్నారన్నది తెలియదు కానీ.. రాధాను మాత్రం బాగానే సూటిగా ప్రశ్నిస్తున్నారు. నిజానికి రంగా ఎప్పుడూ తన విగ్రహాలను పెట్టాలని కానీ.. పూజించాలని కానీ కోరుకోలేదు. ఎంతసేపూ.. ప్రజలకు చేరువ అవ్వాలని ఆశించారు. వారి సమ స్యలపై ఉద్యమించాలని.. ప్రశ్నించాలని.. వారికి అండగా ఉండాలని కోరుకున్నారు. ఈ ఉద్యమంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఇది దండలో దారం వంటివి. ప్రజలను మచ్చిక చేసుకుంటే.. వారి గుండెల్లో చోటు సంపాయించుకుంటే.. ఇక, అసలు ఇబ్బందులు ఉండవన్నది రంగా పాటించిన సూత్రం. ఇది వాస్తవం కూడా. అందుకే ఆయన ప్రజానాయకుడిగా నిలిచిపోయారు. ఈ తరహా సూత్రాన్ని.. రాధా పాటించడం లేదన్నది మెజారిటీ రంగా అభిమానులు చెబుతున్న మాట. పైకి ఎవ రూ ఏమీ అనకపోయినా.. లోలోన మాత్రం ఇదే అసంతృప్తి వారిని వెంటాడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి. ప్రజల కోసంపనిచేసే స్కోప్ కూడా ఉంది. వాటిని వదిలేసి.. కేవలం రంగా జయంతి, వర్ధంతులకు మాత్రమే ఆయన వారసుడిగా తెరమీదికి రావడం.. రెండు దండలు వేసి.. రెండు విగ్రహాలు ఆవిష్కరించి అక్కడికే పరిమితం కావడం పట్ల.. రంగా అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. ముందు ప్రజల్లో ఉండాలని.. వారు చెబుతున్నారు. అప్పుడే రంగా తాలూకు ఎసెన్స్ ఏదైతే ఉందో... అది రాధాకు.. కొనసాగుతుందని అంటున్నారు. అలా లేనప్పుడు.. రంగాను కేవలం విగ్రహాలకే పరిమితం చేసినప్పుడు.. రాధా రాజకీయం లేనట్టేనని అంటున్నారు.

# యూఎస్ లో కుక్కకాటు.. 15 ఏళ్ల తర్వాత పరిహారం..ఎంతంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం కాని దేశానికి వెళ్లి బాధితుడిగా మారి.. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కితే న్యాయం జరిగే పరిస్థితి ఉంటుందా? అంటే.. ఉండదనే మాటే ఎక్కువమంది చెబుతారు. అయితే.. అగ్రరాజ్యం అమెరికాలో మాత్రం ఆ విషయంలో కొంత మినహాయింపు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు నిదర్శనంగా తాజా ఉదంతాన్ని చెప్పాలి. పదిహేనేళ్ల క్రితం తనకు జరిగిన దానికి న్యాయపోరాటం షురూ చేసిన తెలుగోడు.. ప్రస్తుతం అమెరికాలో లేకున్నా.. అతడికి అందాల్సిన పరిహారం అందిన వైనం ఆసక్తికరమని చెప్పాలి. ఇంతకూ అసలేం జరిగిందంటే..

తెలంగాణలోని సూర్యాపేట (ఇప్పటి) జిల్లా చింతలపాలెం మండలానికి చెందిన వి.కిశోర్ 2010లో అమెరికాలో ఉండేవారు. రోడ్ ఐలాండ్ లో ఒక అద్దె ఇంటి కోసం ఆయన కార్లా అనే మహిళ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె పెంపుడు కుక్క కిశోర్ పై దాడి చేసి కరిచింది. దీంతో.. వైద్య ఖర్చుల కోసం 600 డాలర్లు పరిహారం కింద ఇస్తానని హామీ ఇచ్చింది. చెప్పినట్లుగా పరిహారం ఇవ్వకపోగా.. తర్వాతి దశల్లో కిశోర్ ను తిట్టింది. దీంతో ఆయన వాషింగ్టన్ డీసీలో కోర్టును ఆశ్రయించారు.

ఈ కేసులో ఇరు వర్గాల వాదనల అనంతరం అదే ఏడాది కిశోర్ కు పరిహారం ఇవ్వాలని.. కోర్టు ఖర్చులతో కలిపి 10,359 డాలర్లు ఇవ్వాలని కార్లాకు ఆదేశాలు జారీ చేసింది. అయితే.. అప్పటికే ఆమె ఐపీ (దివాళ) పెట్టటం.. ఇల్లు తనఖాలో ఉండటంతో కిశోర్ కు రావాల్సిన పరిహారం రాలేదు. ఇటీవల ఆమె తన ఇంటిని అమ్మేసింది. దీంతో.. కోర్టు ఆదేశాల నేపథ్యంలో పరిహారం మొత్తం వడ్డీతో సహా 29,092 డాలర్లు (మన రూపాయిల్లో చెప్పాలంటే రూ.15.73 లక్షలు) తన ఖాతాలో జమ అయినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం కిశోర్ కెనడాలో ఉంటున్నారు. అయినప్పటికీ తన పాత కేసుకు సంబంధించి పరిహారం వచ్చిన వైనం ఆసక్తికరంగానే కాదు.. అమెరికాలోని చట్టాల అమలు ఎలా ఉంటుందన్న దానికి ఈ ఉదంతం ఒక ఉదాహరణగా చెప్పొచ్చు.

# కూటమి... ఏకలవ్యుడి పరిస్థితే... పవన్ సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో టీడీపీ జనసేన బీజేపీ కలిపి కూటమిగా ఏర్పడ్డాయి. వారి ఐక్యతే 164 సీట్లను సాధించి పెట్టింది. ఏడాదిగా పాలన సాఫీగా సజావుగా సాగుతోంది. అయితే కూటమిలో విభేదాలు ఉన్నాయని వార్తలు వచ్చినప్పుడల్లా అటు చంద్రబాబు ఇటు పవన్ వాటిని ఖండిస్తూనే ఉన్నారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదు రాష్ట్ర భవిష్యత్తు ప్రధానం అని పదే పదే చెబుతున్నారు.అయితే ఆచరణలో కూటమిలో సీఎన్ అలా ఉందా అన్న చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం పేరుతో ఒక్క టీడీపీ ఎమ్మెల్యేలే జనంలోకి వెళ్తున్నారు. మరి జనసేన బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు వెళ్ళడం లేదో లేక అది పూర్తిగా టీడీపీ కార్యక్రమంగా ఉంటే కనుక కూటమిలో మిత్రుల మధ్య గ్యాప్ ఉందన్న సంకేతం జనాల్లోకి వెళ్తుంది కదా అన్న చర్చ ఉంది.ఇలా చాలానే జరుగుతున్నాయి అని అంటున్నారు. సూపర్ సిక్స్ క్రెడిట్ ని కూడా టీడీపీ తీసుకుంటోంది అన్న భావన కూడా వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. ఇక బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు విష్ణు కుమార్ రాజు అయితే కూటమిలో బీజేపీ వాటా తేల్చాల్సిందే అని తాజాగా స్టేట్మెంట్ ఇచ్చేశారు. మరి ఇవన్నీ జరుగుతున్న వేళ ప్రకాశం జిల్లా పర్యటనలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నారు.
ఇంతకీ ఆయన ఏమన్నారు అంటే కూటమి అంటే పిడికిలి అని అభివర్ణించారు. అన్ని వేళ్ళూ ఉండాల్సిందే. ఏ వేలు లేకపోయినా ఏమీ చేయలేం, చివరికి అది ఏకలవ్యుడు మాదిరి పరిస్థితి అవుతుంది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంటే కూటమిలో ఐక్యత ముఖ్యమని పవన్ చెప్పారా అన్న చర్చ అయితే సాగుతోంది. మరో వైపు చూస్తే కనుక చంద్రబాబును జైలులో పెట్టినపుడు జనసేన నాయకులు ఏదేదో మాట్లాడితే తాను టీడీపీ పెద్ద పార్టీ అని వారికి సర్దిచెప్పాను అని పవన్ పాత విషయం ఇపుడు రివీల్ చేశారు.
అంటే బాబుని జైలులో పెడితే జనసేనను దానిని పొలిటికల్ అడ్వాంటేజ్ గా తీసుకోమని నాడు ఎవరైనా చెప్పారా అన్న చర్చ ఇపుడు వస్తోంది. ఇక చంద్రబాబుకు టీడీపీకి 2023లో తాను ఎందుకు అవుట్ రేట్ గా మద్దతు ఇవ్వాల్సి వచ్చిందో మరోసారి పరోక్షంగా పవన్ ఇలా వివరించే ప్రయత్నం చేశారా అన్న చర్చ వస్తోంది.కూటమిలో అందరూ ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని పవన్ అనడం విశేషం. టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నేతలు కలసి ఉండాలని అంతా ఐక్యంగా ఉంటేనే కూటమికి బలం అని పవన్ హితబోధ చేశారు. మరి సడెన్ గా పవన్ నోటి వెంట ఐక్యంగా ఉండాలని అంతా గౌరవించుకోవాలని మాటలు రావడం వెనక ఏమై ఉంటుంది అని అంతా డిస్కష్ చేస్తున్నారు.ఇంకో వైపు చూస్తే వైసీపీ నేతల మీద తనకు వ్యక్తిగతంగా కోపం ఏమీ లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. వారికి 11 సీట్లు వచ్చినా గౌరవిస్తామని అన్నారు. వారు సరైన తీరున విపక్ష పాత్ర పోషించాలని కోరారు. కూటమి ప్రభుత్వం తప్పులు ఏమైనా చేస్తే చెప్పాలని వాటిని సరిదిద్దుకుంటామని పవన్ చెప్పడం విశేషం.అంతే తప్ప రప్పా రప్పా అని కుత్తుకలు కోస్తామని అంటే ఎవరూ భయపడరని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే ఇబ్బందులు వచ్చాయని పవన్ అన్నారు. అనేక కేంద్ర పథకాలను సవ్యంగా వాడుకోలేదని దాని వల్ల జల్ జీవన్ మిషన్ లాంటివి ఆపేశారు అని ఆయన అన్నారు. మళ్లీ వాటిని చంద్రబాబు తాను ఢిల్లీకి వెళ్ళి కేంద్ర పెద్దలతో మాట్లాడి ఆమోదించుకుని వచ్చామని ఆయన చెప్పుకొచ్చారు.కూటమి ప్రభుత్వం కక్షలు తీర్చుకునేది కాదని తప్పు చేస్తే శిక్షించే ప్రభుత్వం అని అన్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్ రాజకీయంగా చేసిన చాలా వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన విశాల దృక్పథంతో ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటారని అంటున్నారు. వాటిని అంతా అలాగే స్వీకరించాలని కూడా అంటున్నారు.

# జిల్లా పాలిటిక్స్: పడుతూ లేస్తూ.. 'పశ్చిమ' ప్రయాస



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి పాలన బాగుందన్న టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లాల రాజకీయాలు ఎలా ఉన్నాయి? అనేది కూడా ఆసక్తికర విషయం. ఎందుకంటే.. జిల్లాల్లో నాయకులు.. అక్కడి రాజకీయాలు బాగుం టేనే ప్రభుత్వంలో ఉన్నవారికి ప్రశాంతత.. మరిన్ని రూపాల్లో పాలనను ముందుకు తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఈ రకంగా చూసుకుంటే.. రాజకీయంగా టీడీపీకి మంచి పట్టున్న జిల్లా పశ్చిమ గోదావరి.. ఇక్కడ బలమైన నియోజకవర్గాలతో పాటు.. బలమైన నాయకులు కూడా ఉన్నారు.అంతేకాదు.. వరుసగా గెలిచే నియోజకవర్గాలు ఉండి, పాలకొల్లు వంటివి కూడా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఉన్నాయి. దీంతో వైసీపీ హవా సాగిన 2019 ఎన్నికల్లో టీడీపీ ఈ జిల్లాలో పట్టు నిలబెట్టుకుంది. గత ఎన్నికల విసయానికి వస్తే... మెజారిటీ సీట్లను జనసేనకు కేటాయించారు. ఫలితంగా పశ్చిమలో ఎక్కువగా జనసేన నాయకులు కనిపిస్తున్నారు. సరే.. గెలుపు ఓటములు ఎలా ఉన్నా.. పార్టీలు, జిల్లాలో రాజకీయాలు ఎలా ఉన్నాయన్నది చూస్తూ.. పడుతూ.. లేస్తూ.. అన్నట్టుగా పశ్చిమ ప్రయాస కనిపిస్తోంది.ఈ జిల్లాలో జనసేన నాయకులకు, టీడీపీ నాయకులకు మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి. ఈ విషయంపై గత కొన్నాళ్లుగా చర్చ సాగుతూనే ఉంది. అయితే.. పార్టీ నాయకులకు హైకమాండ్లుచేస్తున్న హెచ్చరికలు కలిసివచ్చి.. కొంత వరకు మౌనంగా ఉంటున్నారు. ముఖ్యంగా టికెట్లు త్యాగం చేశామని.. అయినా.. తమను పట్టించుకోవడం లేదని తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం బయటకు కూడా వచ్చింది. తాడేపల్లి గూడెం నియోజకవర్గం దీనికి ఉదాహరణ.అయినా.. కూడా అధిష్టానాలు మాత్రం నాయకులను కలిసి ఉండాలనే చెబుతున్నాయి. దీంతో అప్పుడ ప్పుడు ఇలాంటి ఘటనలు తెరమీదికి వస్తున్నా.. వెంటనే చల్లారుతున్నాయి. మళ్లీ సర్దుబాటు చేసుకుం టున్నారు. అయితే.. ఈ తరహా పరిస్థితి పార్టీలకు ఎలా ఉన్నా.. స్థానికంగా ఉన్న ప్రజలకు మాత్రం ఇబ్బందిగానే ఉంది. నాయకుల మధ్య సఖ్యత లేకపోతే.. రేపు ప్రజలు కూడా వారికి చేరువ కారు. వివాదాలు రావొచ్చు.. కానీ, అవి సుదీర్ఘకాలం కొనసాగితే కష్టమే. పశ్చిమలో పడుతూ..లేస్తున్నా.. ఇవి సుదీర్ఘకాలం కొనసాగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

# టెకీ ప్రపంచానికి ఓ ప్రత్యేక దేశం.. భారతీయుడి కల ప్రపంచాన్ని మార్చగలదా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచం మొత్తం మీద టెక్నాలజీ వృద్ధికి ఊపిరిలా నిలుస్తున్న రంగం ఐటీ రంగం. దీని అవసరాలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. ఎన్నో దేశాల్లో, నగరాల్లో ఐటీ పార్కులు, టెక్ హబ్‌లు ఏర్పడుతున్నాయి. అయితే ఈ రంగానికి కేవలం ఒక ప్రాంతం కాదు, ఓ ప్రత్యేక దేశం కావాలనే వినూత్న ఆలోచన ఎవరైనా చేశారా? ఈ అద్భుతమైన ఆలోచనను ఆచరణలో పెట్టే పనికి శ్రీకారం చుట్టారు ఓ ప్రవాస భారతీయుడు బాలాజీ శ్రీనివాసన్.



**బాలాజీ శ్రీనివాసన్ ఎవరు?**

తమిళనాడుకు చెందిన డాక్టర్ల కుటుంబంలో జన్మించిన బాలాజీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీలో డాక్టరేట్ చేశారు. ఆ తర్వాత బిట్‌కాయిన్, బ్లాక్‌చెయిన్ రంగాల్లో క్రియాశీలకంగా మారారు. 'జెనెటిక్ టెస్టింగ్' అనే స్టార్టప్‌ను స్థాపించి, అనంతరం ప్రముఖ క్రిప్టో కంపెనీలకు సీటీఓ గా కూడా పనిచేశారు. డిజిటల్ ప్రపంచంపై ఆయనకు విపరీతమైన నమ్మకం ఉంది.

**'నెట్‌వర్క్ స్టేట్' అనే విప్లవాత్మక ఆలోచన**

బాలాజీ శ్రీనివాసన్ ఎప్పుడో ఊహించిన ఒక విజన్ ఉంది. అది 'నెట్‌వర్క్ స్టేట్'. ఇది ఇంటర్నెట్ ఆధారంగా ఏర్పడిన ఓ డిజిటల్ దేశం. ఇది కేవలం ఆన్‌లైన్‌లో ఉండే సామాజిక వ్యవస్థ కాదు, భౌతికంగా కూడా ఉండే ఒక దేశం. ప్రభుత్వ నియంత్రణలకు అతీతంగా, ప్రగతిశీల ఆలోచనలు కలిగిన యువత కోసం, సాంకేతికత ఆధారంగా అభివృద్ధి చెందే సమాజంగా దీనిని రూపొందించాలని ఆయన సంకల్పించారు.

**సింగపూర్ సమీపంలో ప్రైవేట్ దీవి కొనుగోలు**

ఈ కలను నిజం చేసేందుకు బాలాజీ శ్రీనివాసన్ ఒక ప్రైవేట్ దీవిని బిట్‌కాయిన్ ద్వారా కొనుగోలు చేశారు. ఇది సింగపూర్‌కు సమీపంలో, మలేషియాలోని ఫారెస్ట్ సిటీ దగ్గర్లో ఉంది. ఇక్కడే ఇప్పుడు టెక్నాలజీ, ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'నెట్‌వర్క్ స్టేట్' ఏర్పాటవుతోంది.

**టెకీ ప్రపంచానికి స్వర్గధామం!**

ఇది ఒక దేశంగా మారుతుంది. కానీ ఇక్కడ సంప్రదాయబద్ధమైన ప్రభుత్వం, దాని నియంత్రణలు ఉండవు. ఇక్కడ పని పూర్తిగా ఆన్‌లైన్‌లో సాగుతుంది. జీవితం ఆరోగ్యపరంగా, సమాజంతో మమేకమైనదిగా ఉంటుంది. డెవలపర్లు, డిజిటల్ నోమాడ్స్ ఎక్కడ నుంచైనా పనిచేసేవారు.., క్రియేటర్లకు ఇది నిజంగా ఒక స్వర్గధామం లాంటిది.ప్రస్తుతం ఇక్కడ మూడు నెలల శిక్షణ శిబిరం జరుగుతోంది. ఇందులో టెక్నాలజీ నిపుణులు పాలుపంచుకుంటున్నారు. రోజూ ఉదయం వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, వివిధ కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు.

**"స్టాన్‌ఫోర్డ్ ఆన్ అన్ ఐలాండ్"**

ఈ ప్రాజెక్టుకు బాలాజీ పెట్టిన పేరు "స్టాన్‌ఫోర్డ్ ఆన్ అన్ ఐలాండ్" అంటే సముద్రం మధ్యలో ఉన్న స్టాన్‌ఫోర్డ్ లాంటి విద్యా, టెక్నాలజీ కేంద్రం. ఇది కేవలం ఉద్యోగ అవకాశాలకే కాదు, ఒక కొత్త జీవన పద్ధతికి, ఒక కొత్త సమాజ నిర్మాణానికి బీజం పడినట్టే.

**భారతీయుడి కల ప్రపంచాన్ని మార్చగలదా?**

ఒక భారతీయుడు ప్రైవేట్ దీవిలో టెక్నాలజీ ఆధారంగా దేశాన్ని నిర్మించడం ఒక అద్భుతమైన సాహసం. ఇది భవిష్యత్తులో ఎలా మారుతుంది అన్నది ఆసక్తికరమే కానీ, ఈ ప్రయత్నం ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపించే విధంగా ఉంది. టెక్నాలజీ, డిజిటల్ జీవనం, స్వేచ్ఛా ఆవరణం.. ఇవన్నీ కలిపి ఓ ప్రత్యేక దేశంగా మారుతున్న ఈ ప్రయత్నం భారతీయుల తెలివి, దూరదృష్టిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఉంది.

# పాకిస్తాన్‌ను ముందుంచి చైనా మనపై యుద్ధం చేస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సరిహద్దుల్లో రక్షణ బలగాలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు యుద్ధాలకు సాంకేతిక సన్నద్ధత ఆవశ్యకతపై భారత ఆర్మీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్. సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన FICCI సదస్సులో ఆయన మాట్లాడుతూ, సాంకేతికంగా పురోగమించిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.



**మూడు దేశాలతో ఒకే సరిహద్దులో పోరాటం!**

"భారత్ ఒకేసారి మూడు శత్రుదేశాలతో పాకిస్తాన్, చైనా, టర్కీ వంటి దేశాలతో పోరాడిన అనుభవాన్ని కలిగి ఉంది" అని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ పేర్కొన్నారు. వీటిలో ముఖ్యంగా పాకిస్తాన్ , చైనాల మద్దతుతో భారత భద్రతకు అనేక ప్రమాదాలు ఎదురవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

**చైనాకు 'లైవ్ ల్యాబ్'గా పాకిస్తాన్**

జమ్మూకశ్మీర్‌లోని ఆపరేషన్ సింధు సందర్భంగా భారత సైన్యం ఎదుర్కొన్న పాక్ ఆధునిక ఆయుధాల్లో 81 శాతం చైనా పంపిన హార్డ్‌వేరే ఉపయోగించబడిందని రాహుల్ సింగ్ వెల్లడించారు. "పాకిస్తాన్ చైనాకు ఒక లైవ్ ల్యాబ్‌లా మారింది. చైనా ఆయుధాలను పరీక్షించుకోవడానికి పాకిస్తాన్‌ను వేదికగా వినియోగిస్తోంది" అని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. ఈ వ్యాఖ్యలు చైనా, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న సైనిక సహకారాన్ని, దాని వల్ల భారత్‌కు ఎదురవుతున్న భద్రతాపరమైన సవాళ్లను స్పష్టంగా సూచిస్తున్నాయి.

**టర్కీ సహకారం కూడా!**

పాకిస్తాన్‌కు టర్కీ కూడా మద్దతుగా వ్యవహరిస్తోందని, ఆయుధాలు, డ్రోన్లు, నిఘా సాంకేతికత వంటి అంశాల్లో తగిన సహకారం అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇది భారత్ ఎదుర్కొంటున్న బహుళ ముప్పులను తెలియజేస్తుంది.

**పటిష్టమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఆవశ్యకత**

భవిష్యత్తు యుద్ధాలు ఎక్కువగా టెక్నాలజీ ఆధారితంగా మారబోతున్న నేపథ్యంలో భారత్ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను మరింత పటిష్టంగా నిర్మించుకోవాలని జనరల్ రాహుల్ ఆర్. సింగ్ సూచించారు. "ఆకాశ మార్గం నుంచి వచ్చే ముప్పులను ముందే గుర్తించి ఎదుర్కొనే స్థాయికి మనం చేరుకోవాలి" అని ఆయన అన్నారు. ఇది ఆధునిక యుద్ధాల్లో వైమానిక రక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

**స్వదేశీ పరికరాలతో భద్రత – స్వావలంబన దిశగా**

స్వదేశీ ఆయుధాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశాలపై ఆధారపడకుండా స్వావలంబన దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని జనరల్ రాహుల్ ఆర్. సింగ్ ఉద్ఘాటించారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది.ఈ వ్యాఖ్యలు ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించి భారత సైన్యం ఎంతగా అప్రమత్తంగా ఉందో స్పష్టంగా సూచిస్తున్నాయి. చైనా, పాక్ మధ్య పెరుగుతున్న మిలిటరీ సహకారం పట్ల భారత రక్షణ శాఖ మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు దేశ భద్రతను పెంపొందించడానికి భారత్ తన రక్షణ వ్యవస్థలను నిరంతరం ఆధునీకరించాల్సిన అవసరం ఉంది.

# గాజాలో మానవత్వానికి అగ్నిపరీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్–గాజా మధ్య భీకర యుద్ధం కొనసాగుతుండగా.. గాజా ప్రజలు తీవ్ర మానవీయ సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నారు. కనీసం ఆహారం కోసం కూడా అష్టకష్టాలు పడుతున్న వేళ సహాయ కేంద్రాల వద్ద జరుగుతున్న కాల్పులు మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. తాజాగా ఓ మాజీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ చేసిన సంచలన ఆరోపణలు ఈ పరిస్థితికి కొత్త కోణాన్ని జోడించాయి.



**మహిళలు, చిన్నారులపై కూడా కాల్పులా?**

అమెరికా, ఇజ్రాయెల్ మద్దతుతో స్థాపించబడిన గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ గాజాలోని నిస్సహాయ ప్రజలకు ఆహారం అందించేందుకు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఈ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన మహిళలు, వృద్ధులు, పిల్లలపై కూడా భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారని సదరు కాంట్రాక్టర్ వెల్లడించారు. "ఆ ప్రజలు ఎవరికీ ముప్పు కలిగించలేదు. వారు ఆకలితో వచ్చారు. కానీ తిరిగిపోకుంటే కాల్చేస్తామన్న హెచ్చరికలతో వారిని పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**GHF వివరణ**

ఈ ఆరోపణలపై GHF స్పందిస్తూ వాటిని పూర్తిగా ఖండించింది. "పౌరులపై తాము ఎటువంటి దాడులు జరపలేదు. మేము ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాల ప్రకారం, కొంతమంది వ్యక్తులు అధిక ఆహారం అందుకోవాలన్న ఉద్దేశంతో సిబ్బందిపై ఆయుధాలతో దాడి చేయడానికి యత్నించారు. వారిని ఆపేందుకు మేము ఎదురుకాల్పులు చేపట్టాల్సి వచ్చింది" అని వారు వివరించారు. అయితే, ఈ కాల్పుల కారణంగా చిన్నారులు, వృద్ధులు గాయపడినట్లు వారు అంగీకరించారు. పలు ప్రాంతాల్లో ప్రజలు అధిక ఆహారం కోసం నిర్ణీత మార్గం కాకుండా పక్కదారుల్లోకి వెళ్తుండటంతో ఇజ్రాయెల్ సైన్యం వారిని నియంత్రించేందుకు కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం లేదని స్పష్టం చేస్తూ దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

**ప్రాణాలకు భద్రత లేకుండా మారిన ఆహార యాత్ర**

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మధ్య గాజా ప్రజలు ఆహారం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి బయటకు రావాల్సి వస్తోంది. ప్రస్తుతం గాజాలోకి చేరుతున్న సాయం మొత్తం GHFకి చెందిన కేవలం నాలుగు పంపిణీ కేంద్రాలకే పరిమితమైంది. ఇవి ఇజ్రాయెల్ మిలిటరీ జోన్లలో ఉన్నందున సాధారణ పౌరులకు చేరుకోవడం అత్యంత కష్టంగా మారింది. అత్యల్ప సాయం మాత్రమే కొన్ని గ్రూపులకు చేరుతుండటంతో తీవ్ర తొక్కిసలాటలు జరుగుతున్నాయి. గాజాకు చెందిన మహమ్మద్ సాఖెర్ అనే పౌరుడు మాట్లాడుతూ "ప్రతిసారీ నా ముగ్గురు పిల్లలకు ఆహారం తీసుకురావడానికి బయలుదేరితే మా తలపై కాల్పులు జరుగుతున్నాయి. డ్రోన్లు మనల్ని వెనక్కి వెళ్లాలని హెచ్చరిస్తున్నాయి" అని మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు.

**మానవత్వానికి ఇదే పరీక్ష!**

ఈ ఉదంతాలు గాజాలో మానవ హక్కుల ఉల్లంఘనల తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. సాయం పేరుతోనే ప్రజలపై దాడులు జరిగితే, అది మానవత్వానికి తీరని అవమానంగా నిలుస్తుంది. అన్ని ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు, పారదర్శక నివేదికలు, మానవ హక్కుల పరిరక్షణ ఇప్పుడు అత్యవసరం. గాజా ప్రజల ఆకలి కేకలు ప్రపంచ మనసులను కదిలించాలి. సాయం పేరుతో వారి ప్రాణాలు తీసే దారుణానికి ముగింపు తెచ్చే దిశగా ప్రపంచ దేశాలు చొరవ చూపాలి.

# జడేజా డ్రామా అద్భుతం... ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజం తీవ్ర అసహనం!

- ఎడ్జ్ బాస్టన్ లో టీమిండియా-ఇంగ్లండ్ రెండో టెస్టు
- జడేజాపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ విమర్శలు
- బ్యాటింగ్ చేస్తూ కావాలనే సమయం వృథా చేశాడని ఆరోపణ
- స్పిన్‌కు అనుకూలంగా పిచ్‌ను దెబ్బతీశాడని ఘాటు వ్యాఖ్యలు
- జడేజా చేసింది పెద్ద డ్రామా అని, తాను కూడా అలాగే చేసేవాడినని ఎద్దేవా
- అంపైర్లు చూస్తూ ఉండిపోయారంటూ అసహనం వ్యక్తం చేసిన లాయిడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శిస్తుండటంతో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ డేవిడ్ లాయిడ్ భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాపై సంచలన ఆరోపణలు చేశాడు. జడేజా ఆట స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని, ఉద్దేశపూర్వకంగా సమయాన్ని వృథా చేయడమే కాకుండా పిచ్‌ను పాడుచేశాడని విమర్శించాడు.

రెండో రోజు ఆటలో జడేజా పదేపదే బ్రేకులు తీసుకోవడంపై లాయిడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "ఆట మొదలైన 15 నిమిషాలకే జడేజా డ్రింక్స్, మాత్రల కోసం ఆటను ఆపాడు. మరో 40 నిమిషాలకు మళ్లీ బ్రేక్ తీసుకున్నాడు. ఈ సమయంలో అంపైర్లు నిస్సహాయంగా నిలబడిపోయారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలి" అని అన్నాడు.అంతేకాకుండా, జడేజా తన బౌలింగ్‌కు అనుకూలంగా పిచ్‌ను దెబ్బతీశాడని లాయిడ్ ఆరోపించాడు. "జడేజా ఉదయం చేసిన డ్రామా అద్భుతంగా ఉంది. అతను ప్రతీ బంతి తర్వాత పిచ్‌ను బ్యాట్‌తో కొట్టడం, కాలితో రుద్దడం గమనించాను. ఇది చాలా డ్రై పిచ్. క్రమంగా ఇది స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. వెల్‌డన్ రవి.. నేను నీ స్థానంలో ఉన్నా అలాగే చేసేవాడిని" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత్ భారీ స్కోరు (587) సాధించి, ఇంగ్లండ్‌ను ఆరంభంలోనే దెబ్బతీయడంతోనే లాయిడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# టీమిండియా కెప్టెన్ ఈజీ క్యాచ్ మిస్.. గిల్ తలకు తగిలిన బంతి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్ బాస్టన్ టెస్టులో టీమిండియా కీలక క్యాచ్ మిస్ చేసి భారీ మూల్యం చెల్లిచుకుంటుంది. తొలి టెస్టులో చేసిన తప్పులనే ఎడ్జ్ బాస్టన్ లోనూ రిపీట్ చేస్తుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఎదురు దాడి చేస్తున్న సమయంలో కెప్టెన్ శుభమాన్ గిల్ ఈజీ క్యాచ్ మిస్ చేశాడు. మూడో రోజు ఆటలో భాగంగా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 37 ఓవర్ రెండో బంతిని జడేజా బౌలింగ్ లో బ్రూక్ గట్టిగా కట్ షాట్ కొట్టాడు. స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ క్యాచ్ పట్టడంలో విఫలమయ్యాడు. బంతిని సరిగా అంచనా వేయలేకపోయాడు. ఆలస్యంగా క్యాచ్ కోసం చేతులు చాచడంతో బంతి గిల్ తలకు తగిలింది. క్యాచ్ మిస్ కావడంతో పాటు గిల్ తలకు ఏమైనా ప్రమాదం జరిగిందా అని ఫిజియో వచ్చి చెక్ చేశారు. ఎలాంటి గాయం కాకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. అయితే క్యాచ్ మిస్ చేయడం టీమిండియాకు అతి పెద్ద మైనస్ గా మారింది. వచ్చిన ఛాన్స్ వినియోగించుకొని బ్రూక్ సెంచరీ దిశగా వెళున్నాడు. మరో ఎండ్ లో స్మిత్ ఆకాశమే హద్దుగా చెలరేగుతూ 80 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. గిల్ మిస్ చేసిన క్యాచ్ మ్యాచ్ పై ఎంత ప్రభావం చూపుతుందో చూడాలి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మూడో రోజు లంచ్ సమయానికి ఇంగ్లాండ్ 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసి భారత్ కు ఛాలెంజ్ విసురుతుంది. క్రీజ్ లో బ్రూక్ (91), స్మిత్ (102) ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 338 పరుగులు వెనకబడి ఉంది. రెండో సెషన్ లో అటు కీలకం కానుంది. 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఇంగ్లాండ్ జట్టును హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్ ఆదుకుంటున్నారు.

# 80 బంతుల్లోనే స్మిత్ సెంచరీ.. ఆసక్తికరంగా ఎడ్జ్ బాస్టన్ టెస్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏకపక్షంగా మారుతుందనుకున్న ఎడ్జ్ బాస్టన్ టెస్ట్ ఆసక్తికరంగా మారింది. తొలి రెండు రోజులు భారత్ ఆధిపత్యం చూపించినా.. ఒక్క సెషన్ లో ఇంగ్లాండ్ దూకుడు ధాటికి టీమిండియా వెనకడుగు వేసింది. వికెట్ కీపర్ జెమీ స్మిత్, వైస్ కెప్టెన్ బ్రూక్ ఎదురు దాడికి దిగడంతో ఇంగ్లాండ్ పటిష్ట స్థితిలో నిలిచింది. స్మిత్ 80 బంతుల్లోనే సెంచరీ చేస్తే.. బ్రూక్ 91 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. మూడో రోజు లంచ్ సమయానికి ఇంగ్లాండ్ 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసి భారత్ కు ఛాలెంజ్ విసురుతుంది. క్రీజ్ లో బ్రూక్ (91), స్మిత్ (102) ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 338 పరుగులు వెనకబడి ఉంది. రెండో సెషన్ లో అటు కీలకం కానుంది. 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఇంగ్లాండ్ జట్టును హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్ ఆదుకుంటున్నారు. ముఖ్యంగా స్మిత్ టీ20 శైలిలో చెలరేగుతూ పరుగుల వరద పారించాడు. ప్రసిద్ కృష్ణను టార్గెట్ చేసి బౌండరీల వర్షం కురిపించాడు. వీరిద్దరూ భారత బౌలర్లపై ఎదురు దాడికి దిగడంతో ఇంగ్లాండ్ మూడో రోజు రెండో సెషన్ లో టీమిండియాపై ఆధిపత్యం చూపించింది. వీరిద్దరూ 6 వికెట్ కు అజేయంగా 165 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో స్మిత్ హాఫ్ సెంచరీతో పాటు తన సెంచరీ మార్క్ కూడా అందుకున్నాడు. మరోవైపు బ్రూక్ (91) తనదైన శైలిలో చెలరేగాడు. 77 పరుగులకు మూడు వికెట్లతో ఓవర్ నైట్ స్కోర్ తో మూడో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్.. ఆకాష్ దీప్ వేసిన తొలి ఓవర్లోనే ఒక ఫోర్ తో ఆరు పరుగులు రాబట్టింది. అయితే ఆ తర్వాత సిరాజ్ వేసిన 22 ఓవర్ లో ఇంగ్లాండ్ కు బిగ్ షాగింది. మూడో బంతిని లెగ్ సైడ్ కు దూరంగా విసిరాడు. రూట్ ఈ బంతిని కదిలించుకోవడంతో వికెట్ కీపర్ పంత్ కు క్యాచ్ వెళ్ళింది. రూట్ తన షాట్ సెల్కషన్ కారణంగానే ఈ వికెట్ పోగొట్టుకున్నట్టు తెలుస్తుంది. ఆ తర్వాత బంతికే ఒక అద్భుతమైన ఎక్స్ట్రా బౌన్సర్ తో స్టోక్స్ ను బోల్తా కొట్టించాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# సౌత్ (Vs) నార్త్: దర్శకుల మధ్యనే అసలు పోటీ?



మీనాక్షి చౌదరి చీర లుక్‌లో మెరిసింది








కృతి శెట్టి సొగసైన చీర లుక్‌లో మెరిసింది

ఇటీవలి కాలంలో బాలీవుడ్ దర్శకుల క్రియేటివిటీపై సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. రీమేక్‌లపై ఆధారపడుతున్న బాలీవుడ్ కి సక్సెస్ కరువవ్వడంతో సినీదిగ్గజాల్లో మేథోమథనం మొదలైంది. ఇందులో ప్రధానంగా దర్శకుల వైపే అన్ని వేళ్లు చూపిస్తున్నాయి. దర్శకరచయితలు సరైన కంటెంట్ ని క్రియేట్ చేయలేకపోవడం వల్లనే అసలు సమస్య తలెత్తుతోందని చాలా మంది బహిరంగంగా విమర్శించారు. ఇలాంటి సమయంలో ఒక సౌత్ అగ్ర దర్శకుడి సినిమా, ఒక నార్త్ అగ్ర దర్శకుడి సినిమాతో పోటీపడబోతోంది. ఇది హీరోలను మించి ఆ సినిమాలకు కెప్టెన్సీ చేపట్టిన దర్శకులనే ఫోకస్ చేస్తోంది. లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన కూలీ, అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన %-%వార్ 2%-% చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగనున్నాయి. ఈ రెండు సినిమాల్లో ఏది బెస్ట్ అవుతుంది? అన్నదానిపై చాలా ఆసక్తి నెలకొంది. కూలీ చిత్రంలో రజనీకాంత్, నాగార్జున లాంటి పెద్ద స్టార్లు నటించినా కానీ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పనితనం గురించే ఎక్కువ ముచ్చట సాగుతోంది. లోకేష్ ఇప్పటికే స్క్రీన్ ప్లే మాస్టర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్రిప్పింగ్ గా స్క్రీన్ ప్లేలను మలచడంలో సీట్ ఎడ్జ్ థ్రిల్లర్లను రూపొందించడంలో స్పెషలిస్ట్ అన్న ప్రశంసలు అందుకున్నాడు. అదే సమయంలో హృతిక్, ఎన్టీఆర్ లాంటి స్టార్లతో - వార్ 2 - తెరకెక్కిస్తున్న అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్ర లాంటి కాస్ట్ ఫెయిల్యూర్ సినిమా తీసాడు. రొటీన్ స్టఫ్ తో చాలా విమర్శల్ని ఎదుర్కొన్నాడు. అయితే అతడు ఎక్కువగా మీడియాలో ఫోకస్ అవుతుండటంతో భారీ కాస్టింగ్ సినిమాతో ఏమేరకు పనితనం చూపిస్తాడు? అన్నది కూడా ఆసక్తిగా మారింది. కూలీ VS వార్ 2 బాక్సాఫీస్ వార్ లో విన్నర్ ఎవరు? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. ఈ రెండు చిత్రాలు భారీ క్రేజుతో ఆగస్టులో ఒకే తేదీకి రిలీజ్ బరిలోకి దిగుతున్నాయి. దీంతో ఇది ఒక సౌత్ దర్శకుడికి, నార్త్ దర్శకుడికి మధ్య పోటీ మాత్రమేనన్న చర్చకు తెర తీసింది. లోకేష్ కనగరాజ్ ఉత్తముడా? అయాన్ ముఖర్జీ ఉత్తముడా? అన్నది తేలాల్సి ఉంటుంది. అసలు సౌత్ లో క్రియేటివిటీ ఉందా? నార్త్ లో క్రియేటివిటీ ఉందా? అనేది కూడా తేలే సమయం ఆసన్నమైందన్న ముచ్చటా సాగుతోంది. ఆగస్ట్ 14 డి డే.. ఆరోజు తేల్తుంది ఎవరి సత్తా ఎంత?

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com